యువతతోనే సమాజంలో సుస్థిరత


జెండా ఊపి 2కే రన్‌ను ప్రారంభిస్తున్న డీఎస్పీ కాటమరాజు, సెట్విన్ సీఈఓ మురళీకృష్ణ, డీఈఓ శేఖర్

తిరుపతి కల్చరల్: జనాభాలో 36 శాతం ఉన్న యువత మంచి లక్ష్యం, బాధ్యతతో ముందుకు సాగితే సమాజంలో సుస్థిరత, శాంతి, అభివృద్ధి ఏర్పడుతుందని సెట్విన్ సీఈఓ వీ.మురళీకృష్ణ తెలిపారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సెట్విన్ ఆధ్వర్యంలో శనివారం అలిపిరి నుంచి అరవింద్ కంటి ఆస్పత్రి వరకు 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ 2కే రన్‌ను దిశ పోలీసు విభాగం డీఎస్పీ కాటమరాజు, డీఈఓ శేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. డీఎస్పీ మాట్లాడుతూ అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నేటి యువత బాధ్యతగా వెలగాలన్నారు. డీఈఓ శేఖర్ మాట్లాడుతూ దేశ జనాభా ఎక్కువ శాతం ఉన్న నేటి యువత తమ లక్ష్యాన్ని ప్రణాళికాబద్ధంగా, క్రమశిక్షణతో నేర్చుకోవాలన్నారు. 2కే రన్ పోటీలలో యువజన సంఘాలు, యూత్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు, వికాస్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. బాలురు, బాలికలు రెండు విభాగాలుగా చేపట్టిన ఈ పోటీలలో బాలుర విభాగంలో ఏ.గంగిరాజు, ఐ.వెంకటేష్, సీ.రవిబాబు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొందారు. బాలికల విభాగంలో టీ.మయూరి, ఎస్.నాగరాణి, టీ.మౌనిక విజేతలుగా నిలిచారు. సెట్విన్ మేనేజర్ కే.మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

వైఎస్ విజయమ్మను కలిసిన టీటీడీ చైర్మన్



టీటీడీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో భూమన కరుణాకరరెడ్డి శనివారం హైదరబాద్‌లోని వైఎస్.విజయమ్మను తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ కుటుంబం మరొకసారి తనకు అవకాశం కల్పించడంపై ఆనందం వ్యక్తం చేశారు.

– తిరుపతి మంగళం

సాక్షి క్లాసిఫైడ్స్





అలిపిరి నడక మార్గంలో టీటీడీ ఈవో ఆకస్మిక తనిఖీలు


అలిపిరి నడక మార్గంలోని అడవిలో ఏర్పాటుచేస్తున్న బోను


భక్తులను గుంపులుగా పంపుతున్న టీటీడీ సిబ్బంది

తిరుమల: అలిపిరి కాలిబాటలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసిన అనంతరం శనివారం రాత్రి టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తనిఖీలు చేపట్టారు. ఏడో మైలు నుంచి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వరకు కాలినడకన వెళుతూ శనివారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చిన యాత్రికుల భద్రతా చర్యలను పరిశీలించారు. భక్తులను గుంపులుగా పంపించారు.

రెండు ఘాట్ రోడ్లలో బైక్‌ల నిలిపివేత

తిరుమల: అలిపిరి కాలినడక మార్గంలో చిరుత దాడిలో చిన్నారి మృతితో టీటీడీ విస్తృత భద్రతా చర్యలు చేపట్టింది. శనివారం నుంచి సాయంత్రం 6 గంటల కల్లా అలిపిరి నుంచి తిరుమలకు, తిరుమల నుంచి తిరుపతికి రెండు ఘాట్ రోడ్లలో ద్విచక్రవాహనాల రాకపోకలను నిలిపివేశారు. అకస్మాత్తుగా నిబంధన అమలుకావడంతో వాహన చోదకులు ఇబ్బంది పడ్డారు. వాహన చోదకుల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని టీటీడీ విజిలెన్స్ అధికారులు తెలిపారు. అనంతరం రాత్రి 7 గంటల వరకు అనుమతించారు.

రాయలసీమకు నీటి వాటా కేటాయించాలి

తిరుపతి కల్చరల్: అనాదిగా వెనుకబాటుకు గురవుతున్న రాయలసీమకు నీటి వాటా కేటాయించాలని ప్రత్యేక రాయలసీమ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కూరపాటి సురేష్‌బాబు కోరారు. ఆయన శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. రతనాల సీమగా పేరు గాంచిన రాయలసీమ పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాళ్ల సీమగా మారుతోందని వాపోయారు. శ్రీశైలంలో 885 అడుగుల నీటిమట్టం ఉన్నా కేసీ కెనాల్‌కు నీరు వదలడం లేదన్నారు.

పద్మావతి వర్సిటీ ప్రొఫెసర్లకు జీవిత సాఫల్య పురస్కారాలు



తిరుపతి సిటీ: పద్మావతి మహిళా యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ జాన్ సుష్మా, జర్నలిజం విభాగ ప్రొఫెసర్ త్రిపుర సుందరికి జీవిత సాఫల్య పురస్కారాలు లభించాయి. బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో వీరు చేసిన కృషికి గుర్తింపుగా అవార్డులు అందజేశారు. రాంకో అకడమిక్ అండ్ రీసెర్చ్ సంస్థ శనివారం చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులు అందజేశారు.

నూతన రోడ్ల ప్రతిపాదనను స్వాగతిస్తున్నాం

తిరుపతి సిటీ: ఎస్వీయూలో గ్యాస్ గోడౌన్ మీదుగా సిమ్స్ హాస్పిటల్‌ను అనుసంధానిస్తూ జూపార్క్ వరకు నిర్మించే మాస్టర్ ప్లాన్ రోడ్డును స్వాగతిస్తున్నట్టు తిరుపతి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీ వాతావరణం దెబ్బతినకుండా రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని తాము తొలి నుంచి పోరాడుతున్నామని తెలిపారు. ఈ రోడ్లు స్విమ్స్, రుయా, బర్డ్ ఆస్పత్రులకు వచ్చే రోగులకు ఎంతో ఉపయోగమని తెలిపారు.

చిత్రలేఖన పోటీలకు విశేష స్పందన

తిరుపతి కల్చరల్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా వే ఫౌండేషన్ సహకారంతో రీజనల్ సైన్స్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన చిత్రలేఖన పోటీలకు విశేష స్పందన లభించింది. తిరుపతి, చిత్తూరు, శ్రీకాళహస్తి, కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన సుమారు 39 పాఠశాలల నుంచి 422 మంది విద్యార్థులు హాజరయ్యారు. రీజనల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ శ్రీనివాస నెహ్రూ మాట్లాడుతూ తొలి రోజు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందని, ఆదివారం 8, 9, 10 తరగతుల విద్యార్థులకు పోస్టర్ పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నిర్వహించే పోటీలకు రిజిస్ట్రేషన్ అవసరం లేదన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు పంచాయతీ, చెన్నయ్యగుంట రెవెన్యూ పరిధిలోని అగ్రిగోల్డ్ ప్లాట్లలో ఉన్న నీటి కుంటలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ జగన్నాథరెడ్డి అక్కడికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీయించారు. మృతుని వయస్సు 45 ఏళ్లు ఉంటాయని, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, ఆచూకీ తెలిసిన వారు తిరుచానూరు పోలీస్ స్టేషన్ 94407 96755, 99595 04860లో సంప్రదించాలని ఆయన సూచించారు.

క్రెడాయి ప్రాపర్టీ ఎక్స్‌పోకు విశేష స్పందన


క్రెడాయి ప్రాపర్టీ ఎక్స్‌పోలో ప్రజల సందడి

తిరుపతి కల్చరల్: పీఎల్ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్న క్రెడాయి ప్రాపర్టీ ఎక్స్‌పో–23కి శనివారం విశేష స్పందన లభించింది. వందలాది మంది ప్రజలు విచ్చేసి నిర్మాణ రంగ పరికరాలను కొనుగోలు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా రామకృష్ణ మిషన్ ఆశ్రమ కార్యదర్శి సుకృతానందస్వామిజీ పాల్గొన్నారు. క్రెడాయి చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ క్రెడాయి ప్రాపర్టీ ఎక్స్‌పో ఆదివారం కూడా జరుగుతుందన్నారు. క్రెడాయి అధ్యక్షుడు రాంప్రసాద్, కార్యదర్శి రాజేష్‌బాబు, రాజశేఖర్, ప్రభాకర్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

మృతుడి ఆచూకీ తెలపండి


చిన్న స్వామి నాయుడు

తిరుపతి క్రైం: తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడని, అతని ఆచూకీ తెలిస్తే వెస్ట్ పోలీసులకు తెలపాలని సీఐ నాయక్ తెలిపారు. చిన్న స్వామి నాయుడు(65) అనే వ్యక్తి శుక్రవారం రాత్రి అనారోగ్యంతో రుయాలో చేరాడన్నారు. శనివారం మృతి చెందాడని పేర్కొన్నారు. అతని వివరాలు తెలియలేదని, ఎవరికైనా తెలిస్తే 9440796750లో సంప్రదించాలని కోరారు.

శాంతిభద్రతలకు సహకరించండి


మాట్లాడుతున్న డీఎస్పీ యశ్వంత్

రామచంద్రాపురం: ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు సహకరించాలని డీఎస్పీ యశ్వంత్ కోరారు. ఆయన శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు వద్దన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలంటే పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. సీఐ రాజశేఖర్, ఎస్ఐ గిరిబాబు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

చంద్రగిరి(తిరుపతి రూరల్): చంద్రగిరి నియోజకవర్గంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని చంద్రగిరి వెస్ట్ డీఎస్పీ యశ్వంత్ తెలిపారు. ఆయన శనివారం చంద్రగిరి పోలీస్ స్టేషన్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో దురదృష్టకర సంఘటనలు జరిగాయన్నారు. అవి పునరావృతం కాకుండా అన్ని పార్టీల నాయకులు సహకరించాలన్నారు. అనుమతి తీసుకునే ధర్నాలు, రాస్తారోకోలు చేయాలన్నారు. లేకపోతే కేసులు నమోదు చేస్తామన్నారు. సోషల్ మీడియా వేదికగా పార్టీలను, వ్యక్తులను కించపరిచినా, అవమానించినా చర్యలు తప్పవన్నారు. ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ, టీడీపీ, జనసేన, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా కావడి పండుగ


కురవపల్లెలో కావళ్లు తీసుకుని తిరుత్తణి వెళుతున్న వారికి పూజలు చేస్తున్న గ్రామ ప్రజలు

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలం జంగావాండ్లపల్లె పంచాయతీ కురవపల్లెలో కావడి పండుగ వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. ఆడికృత్తిక తరువాత శ్రావణ మాసంలో అన్ని కుటుంబాలు వారు తిరుత్తణి సుబ్రమణ్యస్వామికి కావడి చెల్లించడం ఆనవాయితీ. శనివారం ప్రతి ఇంటి నుంచి కావడి తీసుకుని బయలు దేరారు. వారిని స్థానికులు ఘనంగా సాగనంపారు.

గద్దర్ ఆశయాలను కొనసాగిద్దాం

తిరుపతి కల్చరల్: ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయాలను కొనసాగిద్దామని పలువురు కవులు, రచయితలు, మేధావులు పిలుపునిచ్చారు. అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో శనివారం బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్‌లో గద్దర్ సంస్మరణ సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఐదుగురు అంతర్రాష్ట్ర స్మగ్లర్ల అరెస్ట్

తిరుపతి క్రైం: అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఐదుగురు అంతర్రాష్ట్ర స్మగ్లర్లను సూళ్లూరుపేట పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద శుక్రవారం సాయంత్రం ఓ గుర్తుతెలియని వాహనంలో గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. సూళ్లూరుపేట సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి తన సిబ్బందితో దాడిచేయగా వివిధ జిల్లాలకు చెందిన ఐదుగురు అంతర్రాష్ట్ర స్మగ్లర్లు దొరికారని తెలిపారు. వీరి నుంచి పది ప్యాకెట్లు (20 కేజీల గంజాయి), ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఏ–1 ముద్దాయి జలాలుద్దీన్ పై ఆంధ్రలో రెండు కేసులు, కేరళ, తమిళనాడులో కూడా కేసులు ఉన్నాయన్నారు. రెండో ముద్దాయి గోవింద్, రాజగోపాల్, రవికుమార్ నర్సీపట్నం, అనకాపల్లి మారుమూల ప్రాంతాల్లో ఆర్ఎంపీ డాక్టర్లుగా చెలామణి అవుతున్నారని తెలిపారు. జలాలుద్దీన్‌తో కలిసి వీళ్లంతా ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారని చెప్పారు. వీరందరిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

క్లుప్తంగా

దేశాభివృద్ధిలో యువతదే ప్రధాన పాత్ర

చంద్రగిరి(తిరుపతి రూరల్): దేశాభివృద్ధిలో యువతదే ప్రధాన పాత్ర అని చంద్రగిరి వైస్ ఎంపీపీ వెంకటరత్నం పేర్కొన్నారు. చంద్రగిరి మండలం పనపాకం సచివాలయం వద్ద శనివారం నా భూమి–నా దేశం నేలతల్లికి నమస్కారం, అమరవీరులకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశం కోసం ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పంచాయతీ అధ్యక్షులు చెంగల్రాయులు, మణియాదవ్, ఉపాధి హామీ ఏపీఓ జ్యోతి పాల్గొన్నారు.

నేడు తిరుపతిలో క్రికెట్ క్రీడాకారుల 3కె రన్

తిరుపతి రూరల్: మన ఆంధ్ర – మన ఏపీఎల్ (ఆంధ్రా ప్రీమియర్ లీగ్) రెండవ సీజన్ క్రికెట్ మ్యాచ్‌లు ఈనెల 16వ తేదీ నుంచి విశాఖపట్టణంలోని డాక్టర్ వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియంలో ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా అక్కడి క్రికెట్ క్రీడాకారులకు మద్దతుగా మ్యాచ్‌లు విజయవంతం కావాలని కోరుతూ ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా బాయ్స్ అండ్ గరల్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3కె రన్ నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం 8 గంటలకు ఎస్వీయూ తారకరామ స్టేడియం నుంచి 3కె రన్‌ను జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ప్రారంభిస్తారు. ఈ రన్ బాలాజీ కాలనీ, టౌన్ క్లబ్, క్రిష్ణాపురం ఠాణా, గాంధీ రోడ్డు చివరి వరకు సాగుతుంది.

టీటీడీ చైర్మన్ భూమనకు సత్కారం



ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని సత్కరిస్తున్న తిరుపతి ఫిలిం సొసైటీ మహిళా విభాగం ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని శనివారం పద్మావతి పురంలోని ఆయన స్వగృహంలో తిరుపతి ఫిలిం సొసైటీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తిరుపతి ఫిలిం సొసైటీ మహిళా విభాగం నేతలు జి.శాంతవాని, ఆర్.అనసూయ, మేరీ, జె.దాక్షాయని, తిరుపతి ఫిలిం సొసైటీ ప్రధాన కార్యదర్శి సీఆర్‌కే.శేషగిరిరావు తదితరులు ఉన్నారు.

టీటీడీ గోశాలల్లో ఘనంగా ఏనుగుల దినోత్సవం



ఏనుగులకు పూజలు చేస్తున్న హరనాథరెడ్డి

తిరుపతి రూరల్: టీటీడీ పరిధిలోని గోశాలల్లో శనివారం అంతర్జాతీయ ఏనుగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి ఆధ్వర్యంలో టీటీడీలోని లక్ష్మి, పద్మావతి, పద్మజ, మహాలక్ష్మి, వైష్ణవి, అవనిజ, శ్రీనిధి ఏడు ఏనుగులకు నువ్వుల నూనెతో మర్ధన చేశారు. పాదాలకు వేప నూనె పూచారు. తిరునామం దిద్దారు. ఏనుగులకు ఇష్టమైన ఆహారమైన రాగి సంగటి, వెదురు ఆకులు, రావి, మర్రి కొమ్మలు, చెరకు గడలు, అరటి, పుచ్చ, దోసకాయలను అందించారు. భక్తులు సైతం ఏనుగులకు ఆహారం అందించారు. హరనాథరెడ్డి మాట్లాడుతూ ఏనుగుల సంరక్షణ ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. అటవీ సమీప ప్రాంతాల్లోని రైతులు పంటల సంరక్షణ పేరుతో కరెంటు తీగలు పెట్టి ఏనుగులు వంటి జంతువులకు హాని తలపెట్టకుండా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అటవీశాఖాధికారులపై ఉందన్నారు.

23 నుంచి ఎస్వీయూ హాస్టల్ ఎంప్లాయీస్ క్రీడా పోటీలు



మాట్లాడుతున్న పి.గురవారెడ్డి

తిరుపతి సిటీ: ఎస్వీయూ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఈ నెల 23వ తేదీ నుంచి ఎస్వీయూ హాస్టల్ ఎంప్లాయీస్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రెసిడెంట్ సి.గురవారెడ్డి తెలిపారు. వర్సిటీలోని అసోసియేషన్ కార్యాలయంలో శనివారం కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 4వ తేదీన ఎస్వీయూ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో పర్మినెంట్, ఎన్ఎంఆర్, టైమ్ స్కేల్ ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో అసోసియేషన్ సెక్రటరీ మునిక్రిష్ణ, వైస్ ప్రెసిడెంట్ బ్రహ్మానందరెడ్డి, షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తిరుపతి అర్బన్: పూర్వ విద్యార్థులు సేవా స్ఫూర్తిలో సంఘాన్ని ఏర్పాటు చేయడానికి అడుగులు వేయడం శుభపరిణామమని మేయర్ శిరీష తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ హోటల్‌లో శనివారం తిరుమల ఎస్వీ హైస్కూల్‌కు చెందిన 1984–85 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉత్తమ మార్కులు సాధించిన, ఉన్నత చదువులు చదువుకుంటున్న పలువురు పిల్లలను సత్కరించారు. పూర్వ విద్యార్థులు ప్రభాకర్, సుజాత, శ్రీనివాసులు, ఉమాపతి, రుక్మిణి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల విజయవంతంపై కృతజ్ఞతలు

పాకాల: స్థానిక ఆనందగిరిపై వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులకు ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఉత్సవాల నిర్వహణలో ఎంతో సహాయ సహకారాలు అందించారని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా సేవలను అందించిన సచివాలయ సిబ్బంది, పోలీసు, వైద్య అధికారులు, వలంటీర్లను అభినందించారు.

రచయిత్రి ధనాశి ఉషారాణికి షైన్ సేవా రత్న అవార్డు

భాకరాపేట: భాకరాపేటకు చెందిన రచయిత్రి, ఉషోదయ సాహితీ వేదిక అధ్యక్షురాలు ధనాశి ఉషారాణి షైన్ సేవా రత్న అవార్డును అందుకున్నారు. భాకరాపేటలో శనివారం షైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కటాక్షం, అధ్యక్షుడు సైలేష్ అధ్యక్షతన వివధ రంగాల్లో తమ ప్రతిభ చూపిన 26 మందికి అవార్డులు అందజేశారు.

ఇండియన్ బ్యాంక్
జోనల్ ఆఫీస్, కెలర్ ఫ్లైడ్, కెటి రోడ్డు, తిరుపతి
ఫోన్ : 0877-2500030 to 56

బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ [illegible] తేది. 22-08-2023 (మంగళవారం) మధ్యాహ్నం గం.12.00 లకు [illegible] బహిరంగ వేలం [illegible]. షరతులు : 1) [illegible] 5) వేలములో పాల్గొనువారు రూ.10,000/-లు ధరావత్తు సొమ్ము చెల్లించవలెను. [illegible]

క్ర. సం.	ఖాతా నెంబర్	ఖాతాదారుని పేరు		
		అలిపిరి బ్రాంచ్		
1	6879230656	ఎం సదిడు	20-05-2020	30,000
2	6967282651	ఎం సదిడు	22-02-2021	42,000
3	6900262518	డి ఎం వేణు	16-07-2020	36,000
		బి.కొత్తకోట బ్రాంచ్		
4	6876941460	సి విజయ భాస్కర రెడ్డి	11-05-2020	50,000
5	6876943194	సి విజయభాస్కర రెడ్డి	11-05-2020	22,000
		బైరెడ్డిపల్లి బ్రాంచ్		
6	6973760278	పి మారుపక్షిప్ప	20-01-2021	65,000
7	6928955781	బి సతీష్ కుమార్	21-10-2020	60,000
8	6950801768	పి లోకేష్	21-11-2020	70,000
9	6941115339	పి కృష్ణప్ప	25-10-2020	1,00,000
10	6999304629	ఎస్ లేపాక్షి	17-03-2021	30,000
		బంగారుపాళెం బ్రాంచ్		
11	6932659270	కె శరత్ బాబు	07-10-2020	80,000
12	6921457801	కె శరత్ బాబు	09-09-2020	60,000
		చౌడేపల్లి బ్రాంచ్		
13	6980791150	జి శ్రీనివాసులు	08-02-2021	34,000
		దిగువమాగం బ్రాంచ్		
14	6852625815	బి నాగరాజ నాయుడు	24-01-2020	36,000
15	6934063976	ఎస్ లోకేశ్వర్	09-10-2020	68,000
16	7011888728	వై తులసి	15-04-2021	64,000
		కాణిపాకం బ్రాంచ్		
17	6917576719	ఎస్ వెంకట సుబ్బయ్య	02-09-2020	46,000
		కపిలతీర్థం రోడ్ బ్రాంచ్		
18	6845551318	ఎ లక్ష్మి	30-12-2019	1,50,000
19	6918020672	పి హరి	28-08-2020	68,000
		కొంగారెడ్డిపల్లి బ్రాంచ్		
20	6891815380	బి కుమార్	20-06-2020	70,000
		కుప్పం బ్రాంచ్		
21	6897813483	ఆర్. శరత్ చంద్రబాబు	08-07-2020	30,000
22	7100004160	శాంతమ్మ జి	14-10-2021	47,000
23	7074565012	ఎం బాలాజీ, తండ్రి : టి.మురుగేష్	02-09-2021	44,000
24	6921971767	ఏ గాయత్రి	10-09-2020	78,000
		మదనపల్లి బ్రాంచ్		
25	6936152196	ఎం శైలజ	15-10-2020	46,000
26	6937576549	ఎం శైలజ	19-10-2020	66,000
27	6937665254	ఎం శైలజ	19-10-2020	34,000
		మైక్రోశాట్ – తిరుపతి బ్రాంచ్		
28	7135109471	సవిరెడ్డి ఇంద్రాణి	21-12-2021	1,72,000
29	7116774372	సవిరెడ్డి ఇంద్రాణి	17-11-2021	2,00,000
30	7224201306	జె.రాజేశ్వరి	07-06-2022	1,00,000
31	7210514444	షేక్ సాబీరా	19-05-2022	32,000
		ములకల చెరువు బ్రాంచ్		
32	7084811477	జీగాని రమణప్ప	30-06-2021	86,000
33	6893998041	పొన్నం వెంకట్రామయ్య	28-08-2020	88,000
34	6962535237	ఎం రెడ్డి శేఖర్	21-12-2020	93,000
35	6907622805	ఎం రెడ్డి శేఖర్	07-08-2020	80,000
		పలమనేరు బ్రాంచ్		
36	7071884766	ఆర్ రాజశేఖర్	27-08-2021	1,40,000
37	7071902256	ఆర్ రాజశేఖర్	27-08-2021	1,50,000
38	7071887561	ఆర్ రాజశేఖర్	27-08-2021	1,79,000
39	7071887514	ఆర్ రాజశేఖర్	27-08-2021	93,000
		రాయల్‌పేట బ్రాంచ్		
40	7071449963	ఎస్ షంషీర్‌జీ	27-08-2021	55,000
41	7261604604	పి లక్ష్మమ్మ	07-12-2022	30,000
42	6918389451	జి వెంకటాచలం	02-09-2020	1,50,000
		సిద్ధేశ్వరకొండ బ్రాంచ్		
43	7135819324	ఎస్ వెంకటాచలం	22-12-2021	41,000
		సదుం బ్రాంచ్		
44	6977999596	ఎస్ వెంకట ముని నల్ల	01-02-2021	1,50,000
45	6984958201	డి వెంకటరమణ	24-12-2020	90,000
		తంబళ్లపల్లి బ్రాంచ్		
46	6992501695	బోనాసి కొండప్ప	05-05-2021	36,000
		తిరుచానూరు బ్రాంచ్		
47	6946756729	పి కృష్ణయ్య	17-11-2020	37,000
48	7303567209	కె ప్రసన్న కుమార్	26-09-2022	1,46,000
49	7303758405	కంబదూరు ప్రసన్న కుమార్	26-09-2022	1,46,000
50	7226179556	కంబదూరు ప్రసన్న కుమార్	05-06-2022	1,26,000
		తిరుమల బ్రాంచ్		
51	6914461562	టి ఎ మధు శేఖర్	26-06-2020	1,33,000
		వాయల్పాడు బ్రాంచ్		
52	7088768869	సుబ్బారెడ్డిగారి శివరామిరెడ్డి	25-08-2021	84,000
53	6878494521	పోలిరెడ్డిగారి చంద్రారెడ్డి	19-05-2020	3,75,000
54	6909548549	బొక్కసం రెడ్డెప్ప	13-06-2020	5,06,000
55	6909552081	బొక్కసం రెడ్డెప్ప	13-06-2020	3,01,000
56	6909506889	పి కిరణ్ కుమార్	13-06-2020	2,01,000
57	6909534187	పి కిషన్	13-06-2020	2,76,000
		విద్యానగర్ కాలనీ, తిరుపతి బ్రాంచ్		
58	6914066857	తెన్నేల భువనేశ్వరి	25-06-2020	67,000

తేది : 11.08.2023
ప్రదేశం : తిరుపతి

సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్ జోనల్ ఆఫీస్, తిరుపతి